సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
ఆదివారం 5 మే 2024
పేజీలు : 10

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు : కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే04): ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపిఓలకు శిక్షణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలను సజావుగా జరిగేందుకు పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. మిగతా 3లో

## బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు అభివృద్ధి చేసేందుకు

# ఒక అవకాశం ఇవ్వండి

▶▶ రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి ▶▶ నవాబ్ పేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ రోడ్ షో





నవాబ్ పేట్ ,మేజర్ న్యూస్ (మే 04): బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ కు అభివృాఎద్ధి చేసేందుకు ఒక అవకాశం ఇవ్వాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం రాత్ర నవాబ్ పేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్ వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీలు 100 రోజుల లో అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల అమలు హామీను మర్చిపోయారు అన్నారు.కాబట్టి మీరు గమనించి మీరు కారు గుర్తు పైన ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలన్నారు. మిగతా 3లో

## మనకు అన్నం పెడుతుంది ప్రధాని మోదీనే : కొండా



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 04) : శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో చేవెళ్ల పార్లమెంటు భారతీయ జనతాపార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణు గోపాల్‌తో కలిసి ఇంటింటికి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. దేశంలో ప్రధానమంత్రి చేస్తున్న పనులను ప్రజలకు వివరిస్తు కరోనా కాలం నుండి ఐదేళ్ల పాటు మనకు అన్నం పెడుతున్నది ప్రధానమంత్రి నరేంద్రమోదీనే వచ్చె ఐదేళ్లపాటు ఫ్రీ బియ్యం ఇస్తానంటున్నారు. అన్ని విధాలా మనకు మంచి పరిపాలన అందిస్తు బీజేపీ పార్టీని మరోసారి ఆదరించాలని ప్రజలకు వివరిస్తు మే 13న కమలం పువ్వు గుర్తుకు మీ అమూల్యమైన ఓటేసి మీ విశ్వేశ్వర్ రెడ్డిని నరేంద్రమోదీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి కుమార్ యాదవ్, శంషాబాద్ బీజేపీ అధ్యక్షులు చిటికెల వెంకటయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు బుక్క ప్రవీణ్ కుమార్, నర్కూడ మాజీ సర్పంచ్ సునిగంటి సిద్దులు, బూర్కుంట సంజీవ, బూర్కుంట గోపాల్, ఎల్లని నాగేష్, మెండె కుమార్, కనకమామిడి విష్ణు, శ్రీకాంత్, పర్వతం వినోద్, తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత : ఎస్ఐ అన్వేష్ రెడ్డి



కుల్కచర్ల,మేజర్ న్యూస్ (మే 04):నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు. వివరాలు ప్రకారం... కుల్కచర్ల మండల పరిధిలోని బొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకట్రాములు శుక్రవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారంతో ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ లు అనుమతి పత్రాలు అడగగా డ్రైవర్ లేవని చెప్పడంతో ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

# రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## కేంద్రంలో అధికారంలోకి వచ్చేది త్యాగాల కాంగ్రెస్ : టిపిసిసి కార్యదర్శి బోద మాధవరెడ్డి



మహేశ్వరం మేజర్ న్యూస్ (మే 4): చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రంలో రాహుల్ గాంధీల నాయకత్వాలను బలపరచాలని టిపిసిసి కార్యదర్శి బోద మాధవరెడ్డి మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మహేశ్వరం మండలంలో కందుకూరు జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, పీసీసీ కార్యదర్శి జానకిరామ్‌లతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉండి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ బిఆర్ఎస్‌ను కేంద్రంలో మతతత్వ విభజన రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపిని ఓడించి లౌకికవాద సుస్థిర ప్రజాస్వామిక పరిపాలన ను అందించే కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. త్యాగాల కుటుంబమైన కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశ ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేశారని 2004, 2009 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ కూటమి ఆధిక్యం సాధించిన సోనియా గాంధీ ప్రధాని పదవి త్యాగం చేసి మన్మోహన్ సింగ్ కు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. పెద్ద చరిష్మా ఉన్న వాజ్ పాయ్ లాంటి నేతకే ఓటమి తప్పలేదని అన్నారు. నెహ్రూ కుటుంబాన్ని కించపరుస్తూ ప్రజాస్వామ్యం రాజ్యాంగం పత్రికా రంగంపై దాడి చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి ఓటమి అప్పదన్నారు. దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతూ 400 సీట్లు గెలుస్తామని బిజెపి దేశ ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతుందని, ఉత్తరాదిన ప్రభావం కోల్పోవడంతో దక్షిణాదిన పెంచుకునే ప్రయత్నం చేస్తున్న బిజెపి సీట్లు పెరిగే అవకాశం లేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి శ్రీశైలం జాతీయ రహదారి చుట్టుపక్కల గ్రామాలు పట్టణాలు టౌన్ షిప్ అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉండడంతో ఈ ప్రాంతానికి మహర్దశ పట్టనుందని పేర్కొన్నారు. సబితాఇంద్రారెడ్డికి కాంగ్రెస్ పార్టీ అనేక పదవులను ఇచ్చి గౌరవించిదని కాని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని దుషించడం సబబుకాదని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బంటు ధనంజయ్, కే శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు తెలుసుకున్న తెలంగాణ ప్రజలు

శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 04) : తెలంగాణ రాష్ట్రంలో గత అసంబ్లీ ఎన్నికలో మోసపూరిత హామీలను నమ్మి కాంగ్రేస్ పార్టీకి ఓటేసి మోసపోయామని తమ తప్పును తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్ తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో కేసీఆర్ బస్సు యాత్రతో ప్రజలో నూతనోత్తేజం వచ్చింది కేసీఆర్ రోడ్డుషోలని సభలకు వస్తున్న ఆదరణ చూసి కాంగ్రేస్, బీజేపీలు ఓర్వలేక పోతున్నాయి. అందుకనీ కేసీఆర్‌ని 48 గంటల ప్రచారంలేకుండ ఈసీతో కుమ్మక్కైయారన్నారు. ఎవరు ఎన్ని కుయుక్తులు చకేసినా... తెలంగాణలో 14 పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించ బోతున్నారన్నారు. చేవెళ్ల పార్లమెంటు స్థానంలో సీయర్ నాయకులు బీసీ సామాజిక వర్గం నేత రాజకీయ కురు వృద్ధులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లక్ష మెజార్టీ ఓట్లతో ఘన విజయం సాధించ బోతున్నారన్నారు. ఆరు గ్యారంటీలు గాలికి ఒదిలి



ఇప్పుడు బీజేపీ కాంగ్రేస్‌లు రాజ్యాంగంపై రిజర్వేన్లపై కొత్త నాటకాలు ఆడుతున్నారన్నారు. అంబేత్కర్ రాసిన రాజ్యాంగం జోలికి వచ్చిన రాజకీయ పార్టీలు కాలగర్భంలో కలిపోతాయి ఇది యావత్తు భారత పౌర సమాజం గమనిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 400 వందులు కాదు 100 స్థానాల్లో బీజేపీ గెలుస్తే మహా గొప్ప అన్నారు. పదేళ్ల బీజేపీ పాలనలో రమాలయం అదంటు ఇదంటు ప్రజలను మభ్య పెటటడమే తప్ప దేశంలో యువతకు మోదీ సర్కారు చేసిందేమీ లేదన్నారు. ఏటా 2 కోట్ల ఉధ్యోగాలు ఏమయ్యాయి, తలా పది లక్షల నగదు ఏమయిందని ప్రశ్నించారు. ఇంకోసారి దేశాన్ని మోదీ చేతిలో పడితే పూర్తిగా అంబానీకీ ఆదానీకి ప్రజలతోసహ అమేస్థారన్నారు. అందుకే తెలంగాణ ప్రజలారా యుకులారా బీజేపీ కాంగ్రేస్ దొందు దొందే వీరి మాయలోపడి మీమూల్యమైన ఓటుని పాడుచేయకుండా అభివృని కోరుకునే పనిచేసే పార్టీ కేసీఆర్ ఆద్వర్యంలో బీఆర్ఎస్ కారుగుర్తుపై వేసి అత్యధిక పార్లమెంటు స్థానాల్లో అభ్యర్థులను గెలిపించుకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా మన చేతులో వుంటాయన్నారు. విజ్ఞతతో మీ అమూల్యమైన ఓటును ప్రతీఒక్కరు బాధ్యతగా వినియోగించుకోవాలని రాచమల్ల సురేష్ పిలుపునిచ్చారు.

# సకాలంలో ఉపాది కూలీలకు డబ్బులు చెల్లించండి

కొందుర్గు, మేజర్ న్యూస్ ( మే 04 ) : ఉపాదిహామీ పథకం కూలీలకు సకాలంలోడబ్బులు చెల్లించాలని బుద్దల జంగయ్య డిమాండ్ చేశారు. శరివారం కొందుర్గు మండల పరిధిలోని ఉత్తరాస్‌పల్లి గ్రామంలో ఉపాది హామీ కూలీ పనులను అడిగి తెలుసున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉపాది హామీ పథకం పనులకు తగ్గట్టుగా వేతనాలు ఇవ్వడం లేదని, గత రెండునెలలుగా రోజువారి కూలీపైన జీవనం కొనసాగిస్తున్న సమయంలోరెండు వారాల జీతం మత్రమే ఖాతల్లో వేయడం జరిగిందని కూలీల శ్రమకు తగిన వేతనం ఎందుకు వేయడం లేదని ఆయన ప్రశ్నించారు. 2005 నుంచి 2013 వరకు ఉపాది హామీ పనులు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నడిచాయని అన్నారు. నరేంద్రమోడి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాది హామీ పథకం పనలకు తగిన నిధులు కేటాయించక నిర్లక్ష్యం వహిస్తునారని అన్నారు. కూలీలకు రోజుకు రూ. 600 ఇవ్వాలని 200 రోజలు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తారని ఆయన వివరించారు. పార్లమెంటు సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి గారికి ఓటు వేసి భారీ మేజారిటితో గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు నరసింహ, జంగయ్య, చెంద్రయ్య, రాయులమ్మ, నీలమ్మ, పోచమ్మ, తదితరులు పాల్గోన్నారు.



## ఇంద్ర పార్కు ధర్నలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మార్పీఎస్ నాయకులు




మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే4): ఇంద్ర పార్కులో మాదిగల మహా ధర్నాకు మహేశ్వర మండలం నుంచి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు శనివారం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. . ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ బక్కని రవి మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 80 లక్షల మంది మాదిగలు ఉండగా తెలంగాణ రాష్ట్రంలో నాలుగు ఎంపీ ఎస్సీ రిజర్వేషన్ స్థానాలు ఉండగా .

ఒక్క మాదిగ కూడా ఎంపీ టికెట్ ఇవ్వకుండా మాదిగలను అవమానపరచడం జరిగింది మాదిగల కంటే తక్కువ జనాభా ఉన్న ఉప కులాలకు ఇచ్చి మాదిగలను అవమానపరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనికి వ్యతిరేకంగానే కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఈరోజు మహా ధర్నా నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి మాదిగలకు సమన్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో గూడపు రాములు మాదిగ పెంజర్ల కృష్ణ మాదిగ కొండని సాయి మాదిగ ఎర్ర భాను ప్రసాద్ మాదిగ కొండని కుమార్ మాదిగ ఆశపల్లి శంకరయ్య మాదిగ నాగరాజ్ మాదిగ బడుసు అనిల్ మాదిగ బడుసు చంద్రయ్య మాదిగ ఎర్ర శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ , బిజెపిలకు ప్రజల చేతిలో

# గుణపాఠం తప్పదు

మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 04): ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను విస్మరించి అమలుకు నోచుకోని హామిలతో దగా చేస్తున్న బిజెపి, కాంగ్రెస్‌లకు లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పనున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నేత, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దేశంలోని నల్లధనాన్ని వెలికి తీసి అర్హులైన ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో 15 లక్షల రూపాయలు జమా చేస్తామన్న ప్రధాని నరేంద్రమోది గడిచిన



పదేండ్ల పాలనలో ఆ ఊసే ఎత్తలేదని, ధరల నియంత్రణలో సైతం చేతులెత్తేసి కార్పొరెట్ కంపెనీలకు వంతపాడి సామాన్యుల జీవితాలను చిద్రం చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన విమర్శించారు. ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి శనివారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్ల పాలనలో అమలుచేసిన సంక్షేమ, అభివృద్ధి పధకాలు మినహా తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒరగబెట్టిందేమి లేదన్నారు. ఎన్నికలకు ముందు వంద రోజుల్లో పూర్తి చేస్తామన్న ఆరు గ్యారెంటిలు అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా హామిలను అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. బిజెపి, కాంగ్రెస్‌లు ప్రజా విశ్వాసం కోల్పొయాయని, ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని గోలి శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ఆర్కపల్లిలో వృద్ధదంపతుల నివాసంలో ఛోరికి యత్నం

### కుటుంబీకులు తేరుకోవడంతో పరారైన దుండగుడు

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మాడ్గుల ఎస్.ఐ ఉపేందర్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 04): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగుడు ఓ వృద్ధదంపతుల నివాసంలోకి చొరబడి ఛోరికి యత్నంచిన సంఘటన వెలుగు చూసింది. స్థానికులు, మాడ్గుల సబ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ తెలిపిన వివరాల మేరకు ఆర్కపల్లి గ్రామానికి చెందిన సిరుసవాడ లక్ష్మయ్య, యాదమ్మ అనే వృద్ధ దంపతులు వేసవి ఎండల నేపథ్యంలో శుక్రవారం ఇంటి ఆవరణలో నిద్రిస్తుండగా అర్ధరాత్రి సుమారు 2గంటల సమయంలో గుర్తుతెలియని దుండగుడు ప్రహరీ దూకి యాదమ్మ మెడలోని బంగారు పుస్తెలతాడును కత్తిరించే క్రమంలో ఆమెతో పాటు లక్ష్మయ్య తేరుకోవడంతో దొంగతనానికి యత్నించిన దుండుగుడు పరారైనట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, బాధిత వృద్ధ దంపతుల కుమారుడు సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, కుమ్మరసంఘం నాయకులు సిరుసవాడ చంద్రశేఖర్‌ప్రజాపతిలు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్.ఐ ఉపేందర్ సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామ కూడలిలో ఉన్న సిసి కెమెరాలను ఆయన పరిశీలించి మాట్లాడుతూ తొందరలోనే దొంగతనానికి యత్నించిన దుండగుడిని గుర్తిస్తామని, వేసవి కాలం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని, గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా సంచరిస్తే వెంటనే మాడ్గుల పోలీస్‌స్టేషన్‌కు గాని, 100 నెంబర్‌కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

## కాంగ్రెస్ యువ సమ్మేళనంలో పాల్గొన్న యూత్ నాయకులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే 4): శనివారం అత్తాపూర్‌లోని ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హల్‌లో చేవెళ్ళ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన యువ సమ్మేళనం కార్యక్రమంలో మహేశ్వరం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గొల్లూరి , కిసాన్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ఇమ్మడి ప్రవీణ్ పటేల్ మహేశ్వరం మండల యువ నాయకులు పెంద్యాల బాల్ రాజ్, ఆనంద్ , షరీఫ్, శ్రీశైలం, సుధాకర్, ప్రకాష్, రాఘవేందర్ యువకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి, ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి , యూత్ కాంగ్రెస్ తెలంగాణ ఇంచార్జి సురభి దివేది, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన జిల్లా బీఎస్పీ అధ్యక్షులు జయసింహా



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 04) : రంగారెడ్డి జిల్లా బీఎస్పీ అధ్యక్షులు రాచమల్ల జయసింహ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జయసింహాతోపాటు ఆయన అనుచర వర్గం పూర్తిగా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాచమల్ల జయసింహా మాట్లాడుతు... రాజేంద్రనగర్ నియోజక వర్గం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమౌతుంది అందుకు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతు... ఆరెస్ ప్రవీణ్ కుమార్ అనుచరులు బీఆర్ఎస్‌లో చేరడం పార్టీకి ఎంతో బలమన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో అందరు సమన్వయంతో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశ్ గౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ సుష్మమహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాండూరుకు బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్, కొండా రాక

### ★ భారీ ర్యాలీ, బహిరంగ సభ



తాండూరు మేజర్ న్యూస్ (మే 04)ః తాండూరు పట్టణానికి నేడు ఆదివారం గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ రానున్నారు. ఆయన తో పాటు చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు హాజరు కానున్నారు. నేడు తాండూరు లో భారీ ర్యాలీ నిర్వహించి సాయంత్రం నాలుగు గంటల కు ఇందిరా చౌక్ లో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఎన్నడు లేని విధంగా ర్యాలీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు బీజేపీ పార్టీ రాష్ట కార్య వర్గ సభ్యులు ఉప్ప రి రమేష్ కుమార్ తెలిపారు. ఈ ర్యాలీ బహిరంగ సభకు తాండూరు టౌన్ తో పాటు సెగ్మెంట్ లోని వివిధ మండలాల కు చెందిన పార్టీశ్రేణులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నట్లు రమేష్ కుమార్ తెలిపారు. ఎంపీ ఎన్నికల ప్రచారాన్ని బీజేపీ పార్టీ జోరుగా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. తాండూరు టౌన్ తో పాటు అన్నీ గ్రామాల్లో ఇంటింటికీ తిరగడంతో పాటు వివిధ దపల్లో ప్రచారాన్ని చేయడం జరిగింతని అన్నారు. ప్రజల్లో బీజేపీ పార్టీ కి మంచి ఆదరణ ఉన్నదని ఆయన అన్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాలతో పాటు చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని గెలుపు ఒకే మెజార్టీ కోసమే కృషి అని అన్నారు హమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను తమ ఉనికి కోసం పోటీలో ఉన్న బి అర్ ఎస్ పార్టీ నీ ప్రజలు నమ్మడం లేదు అని రమేష్ కుమార్ తెలిపారు. ఈ ర్యాలీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి అని రమేష్ కుమార్ కోరారు.

## చలో నెక్లస్ రోడ్‌కు తరలిన కీసర కాంగ్రెస్ నేతలు



కీసర,మేజర్‌న్యూస్ఃరాజ్యాంగాన్ని రద్దు చేయాలని ఆర్ఎస్ఎస్ ఆలోచనలను అమలు చేయబోతున్న బీజేపీని వ్యతిరేకించాలని కీసర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు చినంగని నర్సింహ్మ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని గాంధీ భవన్‌లో రాజ్యాంగ రక్షణ కోసం ఎస్సి కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రితంకుమార్ చెప్పటిన దీక్ష కు మద్దతుగా కీసర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు చినంగని నర్సింహ్మ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి హజరైయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు జలగం శ్రీనివాస్ ,మొరుగు దశరథ్, పూంద్రు మహేష్ ,భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రూ.89,112 విలువ గల,74.26 లీటర్ల మద్యం స్వాధీనం



వికారాబాద్,మేజర్‌న్యూస్(మే04) : అక్రమంగా తరలిస్తున్న 89 వేల 112 రూపాయల విలువ గల 74.26 లీటర్ల విలువైన మధ్యాన్ని వికారాబాద్ రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆర్పిఎఫ్ సిఐ రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆర్పిఎఫ్ ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, కానిస్టేబుళ్లు మదన్ కుమార్, ఆనంద్ కుమార్ పాల్,ప్రేమ్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐ వాణి, జిపిఆర్ ఎస్ఐ శంకరయ్యలు తమ సిబ్బందితో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా వికారాబాద్ రైల్వే స్టేషన్ లో క్లెయిమ్ చేయని రెండు బ్యాగుల నుండి వివిధ బ్రాండ్‌లకు చెందిన 86 సంఖ్యల బాటిళ్లను (74.26 లీటర్లు) స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ 89 వేల 112 రూపాయలు ఉంటుందన్నారు. స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యాన్ని తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఎక్సైజ్ ఎస్ఐ వాణి కి అప్పగించినట్లు చెప్పారు.

## ప్రమాదవశాత్తు వాహనంలో చెలరేగిన మంటలు

### ★ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు ★ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (మే 04)ః ప్రమాదవశాత్తు ఐచర్ వాహనంలో మంటలు ఎగిసిపడటంతో డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకున్నారు. వేసవికాలం ఎండ తీవ్రత 45 డిగ్రీలు ఉన్న కారణంగానే వాహనం ఇంజన్లో నిప్పులు రాజుకున్నట్లు పలువురు తెలిపారు. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని కండ్లపల్లి గేట్ సమీపంలో టీఎస్ 34 టి 3058 ఐచర్ వాహనంలో మంటలు చెలరేగాయి డ్రైవర్ చింటూ రమణ (37) జగన్నాధపురం గ్రామం శ్రీకాకుళం జిల్లా వాసి డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్నారు. తాండూర్ వైష్ణవి షో రూమ్ నుండి కొండాపూర్ గచ్చిబౌలి వైష్ణవి షోరూమ్ లకు రెండు యూనికాన్ బైకులు రెండు హోండా షైన్ బైకులు తీసుకు వెళ్తుండగా ఘటన జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనలో డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకున్నారు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అన్నారు ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు ఆరిపోయినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలి

### పలు గ్రామలలో ఇంటింటికి ప్రచారంలో దూకుడు పెంచిన కాంగ్రెస్



యాలాల మేజర్ న్యూస్ (మే 04)ః శనివారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామలలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా చేతి గుర్తు ఓటు వేసి భారీ మెజార్టీతో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని యాలాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి అన్నారు. యాలాలలో వినూత్నంగా గడప గడపకు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబ,గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య, ఉపాధ్యక్షులు మొహిజ్, గోనెగారీ శ్రీనివాస్(చిన్నా) సహాయ కార్యదర్శి గొల్ల చందు యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు మారుతి, ఉపాధ్యక్షులు శేఖర్ వార్ల సులేమాన్, విమలమ్మ,మిట్ట అంబికా,మైను,బి నర్సింలు, మన్సూర్, దూస శేఖర్, నస్కల్ ఆజిస్, ఉమేష్,మ్యాదరి నవీన్,చాకలి సుదర్శన్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు.

## వ్యక్తి దారుణ హత్య

### ★ భూ తగాదాలే కారణం ★ వివరాలు వెల్లడించిన ఎస్ఐ అరవింద్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మే 04)ః భూ తగాదాలతో సయ్యద్ సిరాజ్ అహ్మద్ దారుణంగా హత్యకు గురైనసంఘటన మోమిన్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో టేకులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం టేకులపల్లి గ్రామంలోసయ్యద్ అస్గర్ అలీ సయ్యద్ సిరాజ్ అహమ్మద్ అనే వ్యక్తి ఇద్దరు పాలివారు. సయ్యద్ సిరాజ్ అహ్మద్ అనే వ్యక్తికి 15 ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. ఈ పొలము వారి యొక్క పాలివాళ్ల నుండి గతంలో కొనుగోలు చేశారు. అయితే వీరి మధ్య కుటుంబం మధ్య భూ వివాదం ఉండటం వల్ల సయ్యద్ సిరాజ్ అనే వ్యక్తి తన యొక్క భూమిలో వాట ఉందని సయ్యద్ అస్గర్ అలీ కి వెళ్లి చెప్పడంతో సయ్యద్ సిరాజ్ అహ్మద్ అనే వ్యక్తిని చంపితే ఇంకా ఎవరు కూడా అడ్డం ఉండరని నెపంతో కర్రతొ తలపై కొట్టడం వల్ల రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయమై పోలీసులు దర్యాప్తు చేసి కేసు నమోదు చేసి నిందితున్ని అదుపులోకి చేసుకొని విచారిస్తున్నట్లు ఎస్ఐ అరవింద్ తెలిపారు.

## బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు అభివృద్ధి చేసేందుకు

# ఒక అవకాశం ఇవ్వండి



**మొదటిపేజీ తరువాయి...** డిసెంబర్ 9తేదీన అధికారంలోకి రాగానే రైతు రుణా మాపీ చేస్తామని ఇప్పటికీ చేయలేరని ఆరోపించారు. కావున ప్రజలు బిఆర్ఎస్ , బిజెపి నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మరోసారి అభివృాఎద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో పట్టం కట్టాలని ఆమె కోరారు.చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారిమెజార్టీ తో గెలిపించాలన్నారు. బడుగు బలహీన వర్గాల నేత,ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... కారు గుర్తుకు ఓటేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు.మీ సేవ చేసుకునే భాగ్యం కల్పించాలన్నారు. బీసీ బిడ్డను మీ సేవ చేసుకునే అవకాశాన్ని ఇవ్వాలన్నారు.మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ.. చేవెళ్లపార్లమెంట్ ప్రజలు రెండు ధపాలు రెడ్డి నేతలకు అవకాశం ఇచ్చారని ,ఈ సారి బిసి నాయకునికి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాలే భవాని, జడ్పీటీసీ కాలే జయమ్మ, సొసైటీ చైర్మన్ రాంరెడ్డి, నాగిరెడ్డి, ప్రశాంత్ గౌడ్, భరత్ రెడ్డి, దయాకర్ రెడ్డి, అజయ్ కుమార్,విజయ్ కుమార్, ఏసుదాస్, బల్వంత్ రెడ్డి , పురుషోత్తం చారి, పాపిరెడ్డి, బుచ్చయ్య, మాజీ ఎంపిటిసి పరమేశ్వర్, ప్రకాశం, ఎలకొండ ఉప సర్పంచ్ భర్త్రప్రకాశం, భారీ సంఖ్యలోబి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు



**మొదటిపేజీ తరువాయి...** అతి నమ్మకంతో వెళ్లకుండా ఏదైనా సందేహం ఉంటే ప్రిసైడింగ్ అధికారి హ్యాండ్ బుక్ చూసి సందేహాలను నివృత్తి చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. చేవెళ్ల లోకసభకు 43 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్ లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి అదనంగా ఉన్నందున సామాగ్రిని తీసుకొని వెళ్లడం మొదలుకొని తిరిగి ఈవీఎం పంపిణీ కేంద్రానికి అప్ప చెప్పేంతవరకు వరకు పోలింగ్ కేంద్రంలో పనిచేసిన సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇబ్బంది పడాల్సి వస్తుందని అందరూ మనసుపెట్టి పని చేయాలని ఆయన సూచించారు.అనంతరం మేరీ నాట్ లోని ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాలకు పంపించే సామాగ్రిని సిద్ధంగా ఉంచాలని మండల తాసిల్దార్ లక్ష్మీనారాయణ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనీ వీరకాంతం లు ఉన్నారు.

## క్రషర్ క్వారీలో మరో యువకుడు మృతి



కీసర,మేజర్‌న్యూస్ః నెలరోజుల వ్యవధిలోనే మరో యువకుడు క్రషర్ క్వారీలో పడి మృతిచెందాడు. కీసర సిఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం...సైనిక్‌పురి ప్రాంతానికి చెందిన గౌతమ్ (21) సేల్స్ మ్యాన్ గా పని చేస్తున్నాడు. గౌతం వీకెండ్ సందర్భంగా తన స్నేహితులతో కలిసి అంకిరెడ్డిపల్లి గ్రామంలోని మహాలక్ష్మి క్రషర్ క్వారీలో ఈతకని వచ్చాడు. సరదా కాస్త ప్రాణం తీసింది గౌతం ఫోటోలు దిగుతూ క్రషర్ క్వారీలో నీటిలో లోతైన గుంతలు ఉండటంతో నీట మునిగి మృతిచెందిన్నట్లు తెలిపారు. స్థానికుల నుండి సమాచారం అందుకున్న కీసర ఎస్ఐ వెంకటేశ్ మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**PASSPORT MISSING**

I, KANCHARLA SAI CHARAN REDDY, S/o Sridhar Reddy, R/o H.no.8-7-98/R.H/8,9/501, Flat No. 501, Mahathi Residency, Hasthinapuram, Hyderabad-79. I lost my Original Passport on 03-05-2024 No. U9810009, Issued on:10-05-2021, while travelling on Bus from Mandamallamma to Hasthinapuram, If found please My contact above address or Cell: 9533641717, 9154472839

# అట్టహాసంగా జరిగిన అందెల జన్మదిన వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 04): మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి. మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు తొమ్మిదవ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల శ్రీకాంత్ గౌడ్ బిజెపి నాయకులు పార్టీ కార్యాలయంలో కలిసి కేకు కట్ చేసి, గజమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. శ్రీకాంత్ గౌడ్ సోదరుడు రవికాంత్ గౌడ్ పలువురు నాయకులు మాట్లాడుతూ.... జనం మెచ్చిన నేత జనం కోసం తపించే నేత ప్రజలు మెచ్చిన నాయకుడని కొనియాడారు. కార్యకర్తకు కష్టం వస్తే కంటి రెప్ప పాటులో వాలిపోయి తన కష్టం అనుకునే వ్యక్తి శ్రీరాములు యాదవ్, అన్నకు ఆశ్రీరా ముని స్వామి కృపాకటాక్ష ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు రామిరెడ్డి, బిఎంసి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, రామోజీ అమితా శ్రీశైలం చారి, దడిగ శంకర్ అనితా ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, బ్యాంకు డైరెక్టర్ తోటా ప్రతాప్, సీనియర్ నాయకులు మంత్రి మహేష్ ముదిరాజ్, నిమ్మల రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్, తోట అమరేందర్ రెడ్డి, చేకూరి అమ రేందర్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, మర్రి అంజిరెడ్డి, పాల్బబాయ్ శ్రీనివాస్,పాల్బయ్ లక్ష్మణ్, గూడూరు శేఖర్ రెడ్డి, పాల్ రెడ్డి, తోట యాదిరెడ్డి, లాలం మహేందర్ యాదవ్, మంత్రి కృష్ణా, మంత్రి శ్రీధర్ ముదిరాజ్, భద్రమోని భాస్కర్ ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, యాతం వెంకటేష్ యాదవ్, తోట సంతోష్ రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన ముదిమ్యాల మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు

### -బీజేపీ గెలుపుకు కృషి చేయాలి



చేవెళ్ల, మేజర్న్యూస్(మే 04) ః బీఆర్ఎస్ పార్టీకి చేవెళ్ల మండలంలో భారీ షాక్ తగిలింది. మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామ మాజీ సర్పంచ్ శేరి స్వర్ణలతదర్శన్ ఆధ్వర్యంలో వార్డు మెంబర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కొండా విశ్వేశ్వర్డడెడ్డి మాట్లాడుతూ.... చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయడమే తమ లక్ష్యమన్నారు. మోడీ పాలనలో దేశంలో ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో ముడిమ్యాల గ్రామ సర్పంచ్ శేరి స్వర్ణలతదర్శన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనె కరుణాకర్రెడ్డి, వార్డు సభ్యులు వై.రవీందర్, గుండాల లక్ష్మినర్సింలు, లావణ్యదుర్గేశ్, జూకంటి కృష్ణ, కోఆప్షన్ కావలి సునీతరమేష్, నాయకులు గోనె రాంరెడ్డి, మలగని శ్రీనివాస్, ఎం.ఆంజనేయులు, వై.సుధాకర్, వై.బాల్రాజ్, వై.రాములు ,ఈ.జంగయ్య, అమరేందర్, ఈ.లక్ష్మయ్య, యూ.విజయ్, యూ.రజినికాంత్, యూ.సురేష్, మల్లేష్, సంకేపల్లి మహేందర్, ఎం.రాము, చాకలి రాము, ఎస్.రవి, ఎస్.మహేందర్, ఎస్.కృష్ణ, గోపాల్ తదితరులు పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో యూ.వెంకటేష్, కావలి బీమయ్య, శ్రీనివాస్, ప్రభాకర్రెడ్డి, పడాల కృపానంద్, యూ.రాములు, యూ.రవీందర్, సి.హెచ్ వెంకటేశ్, ఎస్.మహేందర్, యూ.కృష్ణ, యూ.మహేందర్, యూ.మల్లేష్, అంతారం నర్సింలు,గ్రామస్థులు ఉన్నారు.

## అట్టడుగు వర్గాలకు సంక్షేమం అందించడమే

# కాంగ్రెస్ లక్ష్యం



కందుకూరు,మేజర్ న్యూస్ (మే 04): అట్టడుగు వర్గాలకు సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని జబ్బార్గూడ గ్రామంలో చేవేళ్ళ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ చేసే సంక్షేమ అభివృద్ధి పథకాలే ప్రజలు ఆదరించి గెలిపిస్తారని అన్నారు. దేశంలో పేద, మధ్యతరగతి అట్టడుగున వార్గాలను అండగా కాంగ్రెస్ ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షాన నిలబడే ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. సీఎం రేవంత్రెడ్డి పిలుపు మేరకు కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి రంజిత్రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్రెడ్డి, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మూల హన్మంత్రెడ్డి, మంద సాయిలు,కె.మల్లారెడ్డి,గోపిరెడ్డి సత్యానారాయణరెడ్డి, చిట్టె సత్తయ్య, జాపాల కృష్ణయ్య,సన్నీళ్ళ నర్సింహ, కంబాల పల్లి విష్ణువర్ధన్రెడ్డి, ఉదయ్కిరణ్, పారేషా, నల్ల చెన్నయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్రెడ్డి గెలుపొందడం ఖాయం

### : డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్రెడ్డి



గండిపేట్, మేజర్న్యూస్ (మే 04) : చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్రెడ్డి అన్నారు. శనివారం ఎంపీ అభ్యర్థి రంజిత్రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమన్నారు. ప్రధానిగా రాహుల్గాంధీ ప్రమాణ స్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనాథ్రెడ్డి, నాయకులు మద్దెల ప్రేమ్గౌడ్, గోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుంది



కందుకూరు, మేజర్న్యూస్ (మే 04): గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్రెడ్డిలు అన్నారు. చేవేళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా శనివారం మండల పరిధిలోని బైరాగిగూడ, రాచులూరు, బేగంపేట్ గ్రామాలలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ వరికుప్పల గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బడుగుబలహీన వర్గాలకు చెందిన జ్ఞానేశ్వర్కు టికెట్ కేటాయించడం జరిగిందన్నారు. ఆరు గ్యారెంటీలు సరే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నరకంగా ఉందని, గ్రామాలకు ఆర్టీసీ బస్సులు రానప్పుడు అట్టి పథకం ఉన్న లేకున్నా ఒకటే అని మహిళలు వాపోతున్నారని, అందరికి ఉచిత బస్సు పయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలలో వరి ధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్, మహిళలకు 2500, రైతు బంధు, రైతు కూలీలకు 12 వేల రూపాయలతో పాటు ఉచిత కరెంట్ ఊసే లేదని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ సమస్యలను పక్కదారి పట్టించి ఒకరికొకరు విమర్శించుకుంటున్నారని అన్నారు. చేవేళ్ళ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో మాజీ సర్పంచ్ జంగయ్య, మాజీ ఉపసర్పంచ్లు బండ రవిందర్, కొండల్రెడ్డి, వెంకటేష్ గౌడ్, నాయకులు సామయ్య, లింగం ముదిరాజ్, రాకేష్ గౌడ్, చిట్ట మల్లేష్, హరీష్,శ్రీను,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామ కాలనీలో

## కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 04):చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 18 వ వార్డులో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిజెపి,బిఆర్ఎస్ లకు ఓటు వేసి మోసపోవద్దని,కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు మేలు జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో దాసరి నరసింహ,ఆవారి రమేష్, పున్న బిక్షపతి, నరేందర్, జి.రమణి, బి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో సుస్థిర,సురక్షితమైన పాలన

# మోడితోనే సాధ్యం



కందుకూరు, మేజర్న్యూస్ ( మే 04): దేశంలో సుస్థిర, సురక్షితమైన పాలన కావాలంటే కేంద్రంలో ఎన్డిఏ ప్రభుత్వంతోనే సాధ్యం అని తాజా మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి అన్నారు. చేవేళ్ళ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్రెడ్డి గెలుపే లక్ష్యంగా,మరోసారి నరేంద్రమోడి ప్రధానమంత్రిని చేయాలనే సంక ల్పం తో శనివారం కందుకూరు మండలం కొత్తగూడలో మల్లారెడ్డి, బీజేపీ నాయకులు మహజన్ సంపర్క్లో భాగంగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... ప్రపంచం భారత్ వైపు చూస్తుందని, ప్రధాన మంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం,పెట్టుబడులతో దేశం అభివృద్ధి వైపు పయనిస్తుందని అన్నారు. ప్రపంచంలో 11 వ స్థానంలో ఉన్న దేశం నేడు 5 స్థానానికి ఎదిగిందని అన్నారు. చేవేళ్ల పార్లమెంట్ అభివృద్ధి సాధించాలంటే బీజేపీ బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్రెడ్డిని భారీ మెజార్టీలో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బొక్క సత్యానారాయణ రెడ్డి,హన్మంత్రెడ్డి, శేఖర్రెడ్డి, ఎలిమినేటి కృష్ణ, దయాకర్రెడ్డి, బాలేష్ ముదిరాజ్, ముచ్చర్ల రవీందర్,పసులకాడి చెన్న కృష్ణ, శ్రీపాల్రెడ్డి, అరవింద్రెడ్డి, సుఖేందర్రెడ్డి, ముద్దం ఎల్లారెడ్డి, బూత్ అధ్యక్షుడు తాళ్ళ నరేందర్ ముదిరాజ్, మెరుగు మహేందర్, మండల రవీందర్, ఇస్తారి, బీజేపీ నాయకులున్నారు.

# స్కామ్‌లు చేసే కాంగ్రెస్ వద్దు.. స్కీంలు ఇచ్చే బిజేపి ప్రభుత్వమే ముద్దు

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (మే 04)ః కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని కుక్కింద, అల్లీపూర్, హరిదాసుపల్లి, చింతకుంట,గట్టెపల్లి,రుద్రారం, గడ్డమీది గంగారం గ్రామాలలో శనివారం బిజేపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కరోనా కష్టకాలంలో ప్రపంచ దేశాలకు పెద్దన్నగా నిలిచి భారతదేశంలో ప్రతి పౌరుడికి కరోనా టీకాను అందించి దేశ పౌరుల భద్రతకు భరోసాగా నిలిచిన మోడీ సర్కార్ మరోసారి భారతదేశంలో కొలువుదీరి మరింత దేశాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు.సేవ తప్ప స్వార్థం తెలియని నాయకుడు కోట్ పల్లి ప్రాజెక్టుతో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించిన కల్మషం లేని నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంటు ఎంపీగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు.అనంతరం కుక్కింద గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు జె.బీరప్ప,మహేష్ వారి అనుచరులు బిజెపి పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానంద రెడ్డి, సీనియర్ నాయకులు పాండు గౌడ్, అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, పిఎస్ సిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, మహిళా మోర్చా అధ్యక్షురాలు యాస్కి శిరీష, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, మాధవి, మంజుల జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ,రామకృష్ణారెడ్డి, అనిల్ గౌడ్,మణికంఠ రెడ్డి, రాఘవేందర్ గౌడ్ తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి..

**- పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం - కోటపల్లి మండల కేంద్రంలో పైలట్ ప్రచారం**





కోటపల్లి,మేజర్‌న్యూస్ (మే 04):చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పథకాలను పోతాయని చెప్పిన మీరు నమ్మకుండా ఓటు వేసి గెలిపించి నేడు మోసానికి గురి అయ్యారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. పంద్రాగస్టు లోపల రెండు లక్షల రుణమాఫీ చేస్తానని దేవుళ్ల మీద ఒట్టేసుడు కాదు... నీ మనుమడు మీద ఒట్టేసి చెప్పమని సవాల్ చేశారు. ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు అని ఆరు నెలలైనా ఇంతవరకు ఒకటి పథకం కూడా అమలు చేయలేదన్నారు ఇంకా చేయడం వారి వల్ల కాదన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయని దద్దమ్మలు బోనస్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉండే కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంచి రైతులకు ప్రకటించింది ఆరు పార్టీ కాదా అని అడిగారు. రైతులు ఇబ్బంది పడుతున్నారని 24 గంటల కరెంటు అందించిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన నెల రోజులకే కరెంటు కోతలు మొదలయ్యాయని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కరెంటు కోతలు లేవు రైతులను మరణాలు కూడా లేవన్నారు. ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే రైతు బీమా అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచిన ప్రభుత్వం టిఆర్ఎస్ అన్నారు. 4000 పింఛన్ ఏమైందన్నారు. ఆడబిడ్డలకు 2500 ఇస్తానని పచ్చి మోసం చేసిండు అన్నారు. కాంగ్రెస్లోల్లు కళ్యాణ లక్ష్మి పథకం అంటూ తులం బంగారంతో పాటు లక్ష రూపాయల ఇస్తామని మోసం చేసింది నిజం కాదా అని అన్నారు. కరెంటు బిల్లు కట్టొద్దని అన్న కాంగ్రెస్ వాళ్లు జనాలకు బిల్లు ఎందుకు కొట్టి ఇస్తున్నారో అడగొచ్చు కదా అన్నారు. 500 కి సిలిండర్ ఇస్తామన్నారు ఏమైంది అన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో కోటపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, అమర్నాథ్ పంతులు, రాజు ఎగ్ బాల్ అనిల్ మోసిన్ యువ నాయకులు కార్యకర్తలు ఓటర్లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

**- స్పీకర్ ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు,నాయకులు - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పార్టీ పట్టణ అధ్యక్షుడు,ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి**



వికారాబాద్,మేజర్‌న్యూస్(మే04):బీఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు,శివారెడ్డిపేట్ పిఎసిఎస్ చైర్మెన్,బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇతర సీనియర్ నాయకులు శనివారం సాయంత్రం వికారాబాద్ పట్టణంలోని సాకేత్‌నగర్‌లోని ప్రసాద్ కుమార్ నివాసంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ద సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో కౌన్సిలర్లు హీరేకర్ సురేష్, నవీన్, లంకా పుష్పలతారెడ్డి, బొండల సువర్ణ,

మంజుల ముత్యంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫిజ్,సీనియర్ నాయకులు లంకా లక్ష్మీకాంత్ రెడ్డి,బొండల శ్రీనివాస్,బొండల అశోక్, శ్రీనివాస్ గౌడ్, కొత్తగడి నాయకులు నర్సిములు, రాజమల్లు, ఈశ్వర్, సత్యనారాయణ రెడ్డి,తిమ్మని శంకర్,పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ వి.సత్యనారాయణ,మాజీ పిఎసిఎస్ చైర్మెన్ ఎన్.కిషన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంచంద్రరెడ్డి,రత్నారెడ్డి,రెడ్యా నాయక్,తదితరులున్నారు.

## పోస్టల్ ఓటు వినియోగించుకున్న పోలీసులు



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 4): కొడంగల్ సర్కిల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై భరత్‌రెడ్డి, పోలీసు సిబ్బంది శనివారం పోస్టల్ ఓటును వినియోగించుకున్నారు. ఎన్నికల విధుల్లో భాగస్వాములయ్యే పోలీసులు తమ ఓటు హక్కును ఎన్నికల సంఘం కేటాయించిన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ బూత్‌లో ఓట్లు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగానే ఓటు వేయడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

## ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 4): మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ మడిగే శ్రీనివాస్ కోరారు. శనివారం దుద్యాల మండలంలోని కుదురుమళ్ల గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటు వేస్తే మళ్లీ బతుకులు ఆగం అవుతాయని, బీఆర్ఎస్ పాలనలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం చెందిందని ఆరోపించారు. ఇక బీజేపీ పార్టీ మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లతో అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పి.వెంకట్‌రాములు, కె.సాయిలు, ఆర్.నర్సిములు, పి.శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ యువ నాయకులు



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (మే 04)ః తాండూరు మండలం కరణ్‌కోట్‌కు చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.శనివారం మాజీ ఎంపిపి శరణ/బసప్ప, తుపాకుల బసప్ప ఆధ్వర్యంలో తాండూరులోని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఫిర్‌పాషా, శంషుద్దిన్, సలీం, ఖలీలు, మోసెస్, ఖాలీద్, ఆది, బబ్లు, నసీ, శ్రీనివాస్ గౌడ్, జనప్ప, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి డీకే.అరుణమ్మ గెలుపు ఖాయం



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 4): మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణమ్మ గెలుపు ఖాయమని బీజేపీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి సూరారం రాకేశ్, కొడంగల్ పట్టణ అధ్యక్షుడు గంటి సర్వేశ్వర్ తదితరులు అన్నారు. శనివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని బ్రహ్మన వీధిలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో డీకే.అరుణమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లతో కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మగౌరవం కోసమే ఆర్ఎస్ ప్రవీణ్‌ను గెలిపించండి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మబ్బు సాయిలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 4 )రాష్ట్రంలోని మాదిగల అందరి ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించి.. మాదిగలంతా ఐక్యమై బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మంగివిజయ్, మబ్బు సాయిలు తెలిపారు. శనివారం నాడు ఆమనగల్లు పట్టణంలోని శ్రీ లక్ష్మి గార్డెన్ లో కల్వకుర్తి తాలూకా స్థాయి మాదిగల సన్నాహక సమావేశం ఆమనగల్లు ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు, వస్పుల సాయిలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మబ్బు సాయిలు, మంగివిజయ్ కుమార్ లు. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలను ఏమాత్రం గుర్తించడం లేదని, తెలంగాణ రాష్ట్రంలో మూడు పార్లమెంట్ స్థానాలకు గాను ఒక పార్లమెంట్ స్థానానికి కూడా మాదిగ కులానికి ఇవ్వకపోవడం కాంగ్రెస్ పార్టీ అహంకారానికి నిదర్శనం అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి ఖమ్మం జిల్లాకు చెందిన మల్లు రవికి టికెట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ ప్రాంతానికి చెందిన మేధావి.విద్యావంతుడు .మాజీ ఐపీఎస్ అధికారి అయినా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను మాదిగ కులస్తులందరూ ఐక్యమై గెలిపించేందుకు కృషి చేయాలి అన్నారు. ఆత్మగౌరవం కోసమే కల్వకుర్తి తాలూకాలోని మాదిగ కులస్తులందరూ ఐక్యమై పార్టీలకతీతంగా మన కులానికి చెందిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ముకుమ్మడిగా ఓట్లు వేసి గెలిపించాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గం వర్గంలోని అన్ని మండలాలకు చెందిన 200 మంది మాదిగ కులస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కడ్తాల మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆనంద్, తలకొండపల్లి సర్పంచ్ లలిత జోతయ్య, తాండ్ర సర్పంచ్ బొల్లె సుశీల ఈశ్వర్, అంబేద్కర్ పూలే జాతర వ్యవస్థాపకలు జి. సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు . దరువుల శంకర్, గుమ్మకొండ రాజు, విఠాయిపల్లి రమేష్, బండగల చందు, వంకేశ్వరం దప్పు భీమయ్య, పసువుల రంజిత్, తక్కలపల్లి రాజేందర్, సుధాకర్, మంగళపల్లి నరసింహ, అల్లాజి కిరణ్ శేఖర్, యాదయ్య, పడాల తానయ్య పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాలు వేదికగా కేసీఆర్‌పై అసత్యప్రచారాలు మానుకోవాలి

## ఆకతాయిలపై చర్యలకు కడ్తాల్ పోలీసులకు బిఆర్ఎస్ ముఖ్య నాయకుల ఫిర్యాదు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 04): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుపై కొందరు ఆకతాయిలు సామాజిక మాధ్యమాలు వేదికగా చేస్తున్న అసత్యపు ప్రచారాలు మానుకోవాలని కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్యనేతలు హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఇటీవల నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ ముఖ్యనేతలతో కలిసి కేసీఆర్ మార్గమధ్యంలో శ్రీశైలం జాతీయ రహదారి ప్రక్కన విఠాయిపల్లి సమీపంలోని ఛాయ్ దునియా వద్ద ప్రచార వాహనంలోనే లెమన్ టీ సేవిస్తున్న సందర్భంలో కొందరు అట్టి సన్నివేశాన్ని చిత్రీకరించి సామాజిక మధ్యమాలలో మద్యం సేవిసున్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ మేరకు బీఆర్ఎస్ శ్రేణుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కేసీఆర్‌పై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కడ్తాల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. పోలీసులకు ఫిర్యాదు చేసినవారిలో కడ్తాల్ జడ్పిటిసి జర్పుల



దశరథ్‌నాయక్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మి నర్సింహ్మారెడ్డి, కల్వకుర్తి, తలకొండపల్లి, ఆమనగల్ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు విజయ్ గౌడ్, శంకర్ యాదవ్, అర్జున్ రావు, తలకొండపల్లి మాజీ ఎంపిపి సి.ఎల్.శ్రీనివాస్ యాదవ్, కల్వకుర్తి వైస్ ఎంపిపి గోవర్ధన్‌గుప్తా, మాజీ సర్పంచులు సోనా శ్రీను నాయక్, శంకర్ నాయక్, బిక్షపతి తదితరులు ఉన్నారు.

## మహమ్మద్ సర్వర్ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 04) : మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన మహమ్మద్ సర్వర్ శుక్రవారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహమ్మద్ సర్వర్‌మృతి చెందగా సర్వర్ మృతి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వార తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ జిల్లెల్ల శ్రీశైలం యాదవ్, మండలం ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు జోగు రమేష్ బాదిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు బాదిత కుటుంబ సభ్యులు మహమ్మద్ షరీఫ్‌కు మండల కాంగ్రెస్ అద్యాక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి 3వేల రూపాయలు, శతాబ్ది టౌన్‌షిప్ చైర్మెన్ కాసు శ్రీనివాస్ రెడ్డి 5వేల రూపాయలు, జల్లల శ్రీశైలం యాదవ్ 2వేల 500వదల రూపాయలు అందజేశారు. కష్టకాలంలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలను ఆదుకుంటామని డోకూరి ప్రభాకర్‌రెడ్డి, కాసు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు జల్లెల శ్రీశైలంయాదవ్, ఉపాధ్యక్షులు తిరుపతి గౌడ్, పార్టీ నాయకులు జోగు రామచంద్రయ్య, బర్ల రఘుపతి, బురిగల రమేష్, అమృత లింగం, సుధాకర్ రెడ్డి, లింగం, శివకుమార్, సాకలి సత్తయ్య, ఎండి గౌస్, ఎండి వాజిద్, ఎండి బషీర్, లట్టుపల్లి జగ్గారెడ్డి, పడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్‌రెడ్డిని పార్లమెంట్‌కు పంపాలి

-ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రంజిత్‌రెడ్డి గెలువాలి -కాంగ్రెస్ నేతలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 04) ః కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని పార్లమెంట్‌కు పంపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మీర్జాగూడ మాజీ సర్పంచ్ ఉమ్మెంతల భీమయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున శనివారం మీర్జాగూడ గ్రామంలో ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో, దేశంలో సంక్షేమాభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి గ్రామాల్లో రోజురోజుకు ఆధారణ పెరుగుతుందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రంజిత్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత, ప్రధాన కార్యదర్శి గోనె సరిత, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజ, ముడిమ్యా సోసైటి వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, సోసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, జనార్దన్, నాయకులు పరిగి శ్రీశైలం, పాండు, శేఖర్, మాణిక్యం తదితరులు ఉన్నారు.

## గురు నానక్ విద్యాసంస్థలో ఘనంగా 23వ వార్షికోత్సవ వేడుకలు




ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని గురునానక్ విద్యాసంస్థలో ఈరోజు 23వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరమ్ ఎన్.ఈ.టి.ఎఫ్ , నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ ఎన్.బి.ఏ, నేషనల్ అసెస్మెంట్ , అక్రిడిటేషన్ కౌన్సిల్ నాక్ చైర్మన్ మరియు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఏ.ఐ.సి.టి.ఈ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ డి. సహస్రబుద్ధి పాల్గొని సదస్సును ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ముందుగా విద్యాసంస్థల వ్యవస్థాపకుడు బహుప్రజ్ఞాశాలి ఇటీవల స్వర్గస్తులైన చైర్మన్ తవిన్దేర్ సింగ్ కోహ్లీ గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జెఎన్టియుహెచ్) పరిధిలో అత్యుత్తమ సంస్థగా నిలిచి నాక్ ఏ+ , ఎన్.బి.ఏ మరియు ఎన్.ఐ.ఆర్.ఎఫ్ ఇన్నోవేషన్ కేటగిరీ బ్యాండ్ 101 నుండి 150 క్రింద ర్యాంకులు పొంది, పరిశోధన మరియు ఆవిష్కరణల రంగంలో విద్యార్థులు సిబ్బంది యొక్క ప్రయత్నాలను వివరిస్తూ అందుకు కావలసిన మౌలిక సదుపాయాలు ఇతర సహాయ సహకారాలను అందిస్తున్న యాజమాన్యాన్ని అయన అభినందించారు. అధునాతన రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (ఆర్ అండ్ డి) సౌకర్యాలు మరియు ప్రయోగశాలలను ఉపయోగించుకుని అభివృాఎద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఆయన విద్యార్థులు మరియు అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమ అనంతరం అయన విద్యాసంస్థలో స్థాపించిన రీసెర్చ్ బ్లాక్ ఏఐసీటీఈ ఐడియా- ల్యాబులను సందర్శించి అధ్యాపకులు, విద్యార్థులతో సంభాషిస్తూ ప్రత్యేకంగా మైక్రో, స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ మంత్రిత్వ శాఖ (ఎం.ఎస్.ఎం.ఈ) మంజూరు చేసిన ప్రతిష్టాత్మక ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (ఐపిఎఫ్సి)ని ఆయన ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి.పార్థసారధి, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ రిషి సాయల్, డీన్-ఆర్ అండ్ డి డాక్టర్ ఎస్.వి. రంగనాయకులు, డీన్ అకడమిక్స్ డాక్టర్. సంజీవ్ శ్రీవాస్తవ్, కార్యక్రమ కో ఆర్డినేటర్ డాక్టర్. హరీష్ కుంద్రా, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్. బి. కేదార్‌నాథ్ మరియు అన్ని విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో బీజేపీ పార్టీ తరపున ప్రచారం చేసిన కొండా సంగీతారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 04) : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి కొండా సంగీతారెడ్డి అన్నారు. శనివారం నార్సింగిలో బీజేపీ పార్టీ తరపున ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలంతా కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని మరోసారి పార్లమెంట్‌కు పంపాలని నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ సారి ఆయనను రెండు లక్షల మెజారిటీ రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. మే 13వ తేదీన ప్రతి ఒక్కరూ తరలి వచ్చి పోలింగ్ పాల్గొనాలని ఆమె కోరారు. ఈ సారి బీజేపీ పార్టీకి రెండు లక్షల మెజారిటీ రాబోతుందని సంగీతారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోడీని మరోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే.... కాసానితోనే బడంగ్‌పేట్ అభివృద్ధి సాధ్యం



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 04): చేవెళ్ల పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను ఆశీర్వదిస్తే బడంగ్పేట్ మరింత అభివృద్ధి జరుగుతుందని సంరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాలుగో డివిజన్ స్థానిక కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో బి ఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కే.జ్ఞానేశ్వర్ నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలందరూ పార్లమెంట్ అభ్యర్థిని ఆశీర్వదించి గెలిపిస్తే బడంగ్పేట్ లో కాలనీలన్నీ మరింత అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంరెడ్డి సంజీవరెడ్డి, సంపెల్లి మహేందర్ రావు, రాజేష్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, అంజలరావు, సందీప్, శేఖర్ రెడ్డి, శ్రీశైలం, సత్యనారాయణ గౌడ్, కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రేశ్వర జాతరలో అన్నదానం కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్

★ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శుభప్రద్ పటేల్



తాండూరు మేజర్‌న్యూస్ (మే 04)ః తాండూరులో వెలసిన శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ఎ ా ు ు క ్ ు ్ క ల ు చె ల్లించ ు క ు ంటు న్నార ు. ఉత్సవాల్లో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుకు స్వయంగా శుభప్రద్ పటేల్ వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ... భద్రేశ్వర స్వామి జాతరలో అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. భద్రేశ్వర స్వామి ఆశీస్సులతోతాండూర్ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు శుభప్రద్ పటేల్ తెలుపారు. ఈ కార్యక్రమంలో , జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ ఆలయ ఈవో శేఖర్ గౌడ్, ఆలయ పూర్వ చైర్మన్ బంటారం సుధాకర్, వీరశైవ సమాజ ప్రెసిడెంట్. ఆర్ బస్వారాజ్, వాలి శాంత్ కుమార్, జొన్నల బస్వారాజ్ విజయకుమార్ గంజ్ అసోసియేషన్ నాయకులు రవిశంకర్ పటేల్ శంకర్, బాల్ రాజ్ గౌడ్, విశ్వనాథం , వీరశైవ యువ దళ్ ప్రెసిడెంట్ శశాంక్ , చందు , శ్రావణ్, వినోద్, రామకృష్ణ, శ్రీనివాస్, తెలంగాణ లెక్చరర్స్ ఫోరమ్ ప్రెసిడెంట్ బసంత్ , వెంకట్ , రవీందర్ శుభప్రద్ యువసేన సభ్యులు భాను, రాము, బాలు, శ్రీశైలం, సంజయ్ గౌడ్ , విజయ్, హరీష్ నరేష్ గౌడ్, మనోహర్ , రాము నాయక్ , రవీందర్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, పలు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు మద్దతుగా బిఆర్ఎస్ నేతల ప్రచారం



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 04)ఃచేవెళ్ల పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు మద్దతుగా శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని స్థానిక టిఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే ఏకైక పార్టీ టిఆర్ఎస్ అని అన్నారు. స్థానిక సమస్యల పట్ల కొన్ని సంవత్సరాలుగా స్థానిక సమస్యల పట్ల తెలిసి ఉన్న వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ ను ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి ప్రజా గొంతుకగా పార్లమెంటుకు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్, గ్రామ అధ్యక్షులు బృంగి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి జెట్టిగళ్ళ వెంకటయ్య, మాజీ అధ్యక్షులు ఏదుల సత్తయ్య, మైనార్టీ సెల్ నాయకులుఎండి. రుక్మద్దీన్, మడియకాడి రాజయ్య, కర్రే రాములు, వెంకట్రాములు, చాకలి కృష్ణయ్య, నాగని బిచ్చన్న, శివాని ఎల్లయ్య, శివాని పెద్ద నరసింహులు, కంగారి బాలకృష్ణ, ఏదుల రమేష్, చాకలి నారాయణ, తుప్పలి అరవింద్, దోరేపల్లి శ్రీనివాస్, శావుకు పెంటయ్య, చెవుల వెంకటేష్, ఆజామ్, వడ్డే మల్కయ్య, సయ్యద్ రషీద్, అనంతసాగర్ రాములు, మేకల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలి

★ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 04)ః ఈ నెల మే 3 నుంచి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ హక్కును ఎలక్షన్స్ డ్యూటీలో ఉన్న ఉద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. కూకట్ పల్లి లోని జే న్ టీ యు ఆడిటోరియం లో పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతం, జోనల్ కమిషనర్,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అభిలాష్ అభినవ్ ల తో కలసి కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్ ల రిజిస్ట్రేషన్ వివరాలతో కూడిన రిజిస్టర్లను పరిశీలించి, ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ పద్ధతిన ఎంతమంది ఓటు హక్కును వినియోగించుకున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి మురళి, ఎం ఆర్ ఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర్ బీసిల గొంతుక : మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మే 04)ః కారుగుర్తు కు ఓటేసి కాసాని జ్ఞానేశ్వర్ ను పార్లమెంట్ కు పంపిద్దమని దోమ మండల మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు కె. రాజిరెడ్డి అన్నారు. శనివారం దోమ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం ఉదన్ రావు పల్లిలో పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభం చేసి బీ అరెస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ భోయిని లక్ష్మయ్య కో ఆప్షన్ ఖాజా పాష, గోళ్ళ శ్రీనివాస్, కొస్గి రాములు, మాల నవీన్,మైనొద్దిన్,లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనాభ లో అత్యధిక శాతం ఉన్న బిసి ల నుండి చెట్ట సభలకు తగిన ప్రాతినిధ్యం లేదని బిసి కులాల మేదావులు తొంబై మూడు కుల సంఘాల నాయకులు యువకులు, విద్యావంతులు,పలు వేదికల్లో ప్రస్తావిస్తున్నవిషయాలను గుర్తు చేస్తూ కాసాని నీ గెలిపించుకునే మార్గాలను వేతకాలని ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో పేరు కలిగిన కాసాని జ్ఞానేశ్వర్ ను చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా కెసిఆర్ టికెట్ ఇచ్చినందున బాధ్యత బిసి కులాల వారితో పాటు అందరం బాధ్యత గా తిస్కుందామని సర్పంచ్ కె.రాజిరెడ్డి అన్నారు. మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కళ్ళ బోల్లి అబద్ధపు మాటలు చెప్పి అధికారం లో కి వచ్చి ఇచ్చిన హామీలు ఉచిత విద్యుత్ గ్యాస్ రాయితీ మహాలక్ష్మి పెన్షన్ల పెంపు వంటి అన్ని మరచి పోయిందని అన్నారు. ఉదన్ రావు పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది అని కాసాని గెలుపు ఖాయం అని రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ సభ్యులు బండి సాయిలు,మైను,ఉదనారావు పల్లి బీఅరెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం



దోమ, మేజర్‌న్యూస్ (మే 04)ః చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిగెలుపే లక్ష్యంగా దోమ మండలపరిధిలో ని మోత్కూరు, గోన్యాన నాయక్, బద్యానాయక్ తండాలో కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

## ఈవిఎం ల కమిషనింగ్ ప్రక్రియ ను పకడ్బందీగా చేపట్టాలి

### పార్లమెంట్ ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 04)ః ఈ నెల 13న, జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కోసం ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశించారు. శనివారం మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని లయోలా అకాడమి జూనియర్ కాలేజి లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి కమిషనింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు.అదేవిధంగా కూకట్ పల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జేఎన్టీయు లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో కొనసాగుతున్న కమిషనింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి అధికారులకు సూచనలు చేశారు. బ్యాలెట్ పేపర్ ,బ్యాలెట్ యూనిట్లు, లలో అభ్యర్థులకు కేటాయించబడిన ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును పరిశీలించారు. పోలింగ్ కోసం ఈవీఎంలను అన్ని విధాలుగా సిద్ధం చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మేరకు కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈవీఎంలలో అమర్చే పవర్ ప్యాక్స్, రోల్స్ సరిపడా ఉన్నాయా అని ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సైదులు, కూకట్ పల్లి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అభిలాష్ అభినవ్, ఎం ఆర్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టండి

★ ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం

★ డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (మే 04)ః కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్ద ఉమ్మంతాల్ గ్రామంలో మండల అధ్యక్షులు సురేందర్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పని ప్రదేశం వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. రంజిత్ రెడ్డి ప్రజలందరికీ అందుబాటులో ఉంటారని ఈ ప్రాంత అభివృద్ధి రంజిత్ రెడ్డి తోనే సాధ్యమని అన్నారు. అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలని కోరారు మే 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ కాంగ్రెస్ నాయకులు బాదాం శ్రీనివాస్ గుప్తా వెంకటేష్ గుప్తా సుభాష్ శ్రీనివాస్ గుప్తా అల్తాఫ్ ఆయాబ్ ఖాన్ కాటం రామచంద్రయ్య ప్రవీణ్ మోయిన్ భాష పెద్ద నారాయణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ బావిగి బద్రేశ్వర స్వామి వారి సన్నిధిలో కోటం వీరప్ప కుటుంబం 12ఏళ్ల నుండి స్వామి వారికి గజమల సమర్పణ



తాండూరు మేజర్ న్యూస్ (మే 04)ః తాండూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ భవిగి బద్రేశ్వర స్వామి వారి జాతర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. స్వామి వారికి పన్నెండు ఏళ్ల నుండి తాండూరు పట్టణానికి చెందిన కొటం వీరప్ప కుటుంబం సభ్యులు ప్రత్యేక ఆనవాయితీగా శ్రీ స్వామి వారికి పల్లకి సేవ అలంకరణకు భారీ గజమలను సమర్పిస్తున్నారు. ఈ సారి కూడా కుటుంబ సభ్యుల తో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకొని గజమా లను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 12ఏళ్ల నుండి స్వామి వారికి సేవ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ సేవలో కోటం కుటుంబ సభ్యులు శంకర్, లింగంతో పాటు పూజారి విజయ్ కుమార్, ఈ ఓ శేఖర్ గౌడ్, బద్రన్న, వినోద్ కుమార్, జొన్నల వినోద్, శెట్టి భాస్కర్, రవికుమార్, సందీఫ్, శ్రవణ్, ప్రవీణ్,సంపత్, వీర శైవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### తాండూరులో ఘనంగా జరిగిన శ్రీ బావిగి బద్రేశ్వరస్వామి రథోత్సవం



**వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు**

తాండూరు మేజర్ న్యూస్ (మే 04)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణములో వెలసి ఉన్న శ్రీ బావిగి బద్రేశ్వర స్వామి వారి జాతర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే శనివారం నాడు రాత్రి రతొత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా జాతర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. నేడు ఆదివారం నాడు రాత్రి పూట కుడా లంక దహనం ను ఘనంగా చేపట్టనున్నారు. ఈ జాతర వేడుకలు పది హేను రోజుల పాటు సాగనున్నాయి ఈ వేడుకలల్లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, వివిధ పార్టీలకు చెందిన ఎంపీ అభ్యర్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు జాతర వేడుకలకు సంబంధించి పోలీస్ లు కుడా పెద్ద సంఖ్యలో పోలీస్ బలగాలను మోహరించారు ఎక్కడ చూసినా పోలీస్ లే కనిపించారు. జిల్లా ఎస్పీ కోటి రెడ్డి ప్రత్యేకంగా జాతర వేడుకల ప్రాంతాన్ని సందర్శించారు. తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి అధ్వర్యంలో పోలీస్ లు బందో బస్తు నిర్వహించారు.

# మాదిగ ద్రోహి మందకృష్ణ మాదిగ

## -30ఏళ్లుగా మాదిగ జాతిని తాకట్టు పెట్టిన మందకృష్ణ -మాదిగ జాతి మేలుకోవాలి

## -ఏబీసీడీ వర్గీకరణ కాంగ్రెస్‌తోనే సాధ్యం -పొకల కిరణ్‌కుమార్ మాదిగ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 04) ః మాదిగ ద్రోహి మందకృష్ణ మాదిగ అని, గత 30ఏళ్లుగా మాదిగ జాతిని మందకృష్ణ మాదిగ తాకట్టు పెట్టాడని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మెన్ పొకల కిరణ్‌కుమార్ మాదిగ అన్నారు. శనివారం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... మందకృష్ణ మాదిగ 30ఏళ్లుగా అధికార పార్టీలతో కుమ్మక్కై మాదిగ జాతికి ద్రోహం చేశారని, మాదిగ ద్రోహిగా నిలిచారన్నారు. వంద రోజులో ఏబీసీడీ వర్గీకరణ చేస్తానన్న మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. మాదిగల ఓట్లు దండుకునేందుకే ఏబీసీడీ వర్గీకరణ తెర మీదికి తెచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మాదిగ జాతి మద్దతు తెలుపుతుందన్నారు. మోత్కుపల్లి నర్సింలును అడ్డం పెట్టుకుని టీడీపీలో ఎన్నో పదవులు అనుభవించవని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న మోత్కుపల్లి నర్సింలు కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం సరికాదన్నారు. మందకృష్ణ మాదిగ, మోత్కుపల్లి నర్సింలు మాదిగ జాతి ద్రోహులని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తాటికొండ రాజయ్యకు డిప్యూటి సీఎం ఇచ్చి ఆరు నెలల్లోనే తొలగించిందని, పదేళ్లుగా బీజేపీ, బీఆర్‌ఎస్ మాదిగలకు తీరని అన్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. మాదిగ జాతిని మేలుకోల్పేందుకు 17పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు వివరించారు. మంద కృష్ణ మాదిగ బీజేపీకి ఓట్లు వేయాలని అడిగితే పర్వలేదని, మాదిగలు ఓట్లు వేయాలని అడిగితే ఊరికించి కొట్టాలన్నారు. ఇంకేంత మందిగల బిడ్డలకు అన్యాయం చేస్తావని, మాదిగ సమాజాన్ని శత్రువుగా మారుస్తున్నావని మండిపడ్డారు. మాదిగలకు అత్యంత ద్రోహి వెలమ, మతోన్మద బీజేపీ అని విమర్శించారు. రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోనే ఏబీసీడీ వర్గీకరణ సాధ్యమవుతుందన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ అంతం కావాలన్నదే తమ లక్ష్యమన్నారు. మాదిగలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో స్టార్ క్యాంపెయిన్ కన్వీనర్ సున్నపు వసంతం, టీపీసీసీ ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ న్యాయవాధి మల్లన్న, కార్యదర్శులు జి.నాగరాజు, ప్రేమ్‌రాజ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మణిందర్, ప్రధాన సలహాదారులు రాజాలింగం, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, యూత్ ప్రధాన కార్యదర్శి కార్తీక్‌రెడ్డి, నాయకులు దుర్గప్రసాద్, మాణిక్యం, యాదయ్య, మల్లిఖార్జున్ తదితరులు ఉన్నారు.

# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి..

## రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపర్చాలి : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 04)ఃపార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్థానిక సమస్యల పట్ల కొన్ని సంవత్సరాలుగా అపార అనుభవం ఉన్న వ్యక్తి రంజిత్ రెడ్డి అని అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ కు ఓటు వేస్తే అభివృద్ధిని దూరం చేసుకున్నట్లే అని చెప్పారు. టిఆర్ఎస్ అధికారం అప్పగిస్తే ప్రజా సంక్షేమాన్ని యాది మరిచి స్వలాభం కోసం పథకాల పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేశారని చెప్పారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మతతత్వ రాజకీయాలు చేయడమే తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదు అని అన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరు అర్థం గుర్తుకు ఓటు వేస్తే రంజిత్ రెడ్డిని గెలిపించి రాష్ట్రంలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిచంద్ర, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు రవీందర్, మాజీ సర్పంచ్ లక్ష్మీ ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ చంద్రభూపాల్ రావు, స్థానిక నేతలు సోమలింగం, భాస్కర్, కృష్ణయ్య, షర్ఫుద్దీన్, పులింగ చిన్న వెంకటేష్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ - కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్‌కి బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల ర్యాండ మైజేషన్ పూర్తి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 04)ః మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని సికింద్రాబాద్ – కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్ కు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి పాట్స్ ల రెండవ దశ రాండ మైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. శనివారం వి సి మీటింగ్ హాల్లో సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా, మల్కాజిగిరి ఎన్నికల అధికారి గౌతమ్ ,సికింద్రాబాద్ కంటోన్మెంట్ జాయింట్ సి ఇ ఓ ఆకాశ్ కుమార్ శర్మ, అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి సమక్షంలో రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది.శనివారం వి సి హాల్ లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 232 పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు 580, కంట్రోల్ యూనిట్లు 290, వి వి పాట్స్ 324 కేటాయించడం జరిగిందని ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు.

## చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని ఆదరించాలి



శంకర్ పల్లి మేజర్ న్యూస్ (మే 4 )చేవెళ్ల కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని ఆదరించాలని అభ్యర్థి సతీమణి టీటీడీ బోర్డు సభ్యురాలు సీత అన్నారు. శంకర్ పల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆమె సమక్షంలో పలు గ్రామాలకు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గడీల పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృ ఎద్ధి సాధించనుందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం తప్పనిసరిగా నెరవేర్చి తీరుతుందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు ఎంపీ రంజిత్ రెడ్డికి మరో 5 ఏళ్ళు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. మే 13న ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. ఎంపీ రంజిత్ రెడ్డి కుమారుడు ఆర్యన్ రెడ్డి శంకర్ పల్లి మున్సిపల్ లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ బీమ్ భరత్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు సత్యనారాయణ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి, టీపీసీసీ కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశంలో నంబర్1

### -కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 04) ః కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణను నంబర్1 రాష్ట్రాంగా తీర్చిదిద్దారని మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్ అన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తరపున శనివారం అల్లవాడ, జాలగుడెం, రామన్నగూడ, సింగప్పగూడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఆగస్టు 15న రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమాభివృద్ధి పథకాలు అమలు చేశారని చెప్పారు. 24గంటల కరెంట్ అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రజల పక్షాన కోట్లాడే వ్యక్తి కేసీఆర్ అని, పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు శేరి శివారెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వంగా శ్రీధర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, మార్కెట్‌కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, మాజీ వైస్ చైర్మెన్లు గిరిదర్‌రెడ్డి, బ్యాగరి నర్సింలు, డైరెక్టర్లు మహేష్, వెంకటేశ్, చాకలి కృష్ణ, నాయకులు గుడుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, రాములు, మహేందర్, నర్సింలు, శేరి రాజు, మద్దెల చింటూ, నరేందర్‌రెడ్డి, గణేష్, కుమార్, రాంప్రసాద్, కార్యకర్తలు, యువకులు తదితరులు ఉన్నారు.



# చీర్యాల్ ఆలయంలో వైభవంగా శ్రీసుదర్శన్ నరసింహ యాగం

**- స్వామివారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు - భక్తులకు స్వచ్ఛంధంగా సోలీస్ ఆసుపత్రి మజ్జిగ పంపిణీ**



కీసర,మేజర్‌న్యూస్‌:శ్రీ చీర్యాల లక్ష్మి నృసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీసుదర్శన నరసింహ యాగం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా జరిగిన హోమంలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ షోడశ (16 వ) వార్షిక బ్రహ్మోత్సవాలు రెండవ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు స్వామివారికి పంచామృత నవ కళాశాభిషేకం ,విశ్వక్సేన పూజ ,పుణ్యావచనం ,రక్షాబంధనం ,అఖండ జ్యోతి స్థాపన ,అంకురార్పణ ,అగ్ని ప్రతిష్ట వంటి అధ్యాత్మిక కార్యక్రమాలు శనివారం జరిగాయి.

స్వామివారిని దర్శించుకున్న పలువరు ప్రముఖులు....

ఆలయ బ్రహ్మోత్సవాలు స్వామివారి దర్శనానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ మంత్రి సినీ నటుడు బాబు మోహన్, కీసర మండల్ ఎంపిపి మల్లారపు ఇందిరా లక్ష్మి నారాయణ, ఆలయ ధర్మకర్త శ్రీ హరిలు విచ్చేశారు. దర్శనం అనంతరం వారికి ఆలయ చైర్మన్ పండితుల వేధమంత్రోచ్చరణాల మధ్య స్వామివారి ఆశీర్వాచనం చేసి ఆలయ జ్ఞాపికను అందజేశారు.





భక్తులకు స్వచ్ఛంధంగా సేవలు...

నాలుగు రోజులు శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మి నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వారితో పాటు కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం, సోలీస్ ఐకేర్ ఆసుపత్రి వారిచేత భక్తులకు స్వచ్ఛంధంగా మజ్జిగ అందజేత వంటి కార్యక్రమాలు అందుతున్నాయి.

# గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ఎంతో కృషి..

**-చేవెళ్ల కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**- బంజారా ఆదివాసి కాంగ్రెస్ ఆధ్వర్యంలో పరిగి తాలుక స్థాయి కార్యకర్తల సమావేశం**



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 04):గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పివిఆర్ గార్డెన్ లో చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా పరిగి నియోజకవర్గ స్థాయి ఆదివాసి బంజారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పీసీసీ ఆదివాసి కాంగ్రెస్ స్టేట్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ , ఆదివాసి కాంగ్రెస్ స్టేట్ వైస్ చైర్మన్ రఘు నాయక్ రూడావత్, స్టేట్ కో ఆర్డినేటర్, చేవెళ్ల ఇంచార్జ్ గణేష్ రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గిరిజనుల అభ్యున్నతి కోసం పాటుపడే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషిచేసి ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో హస్తాం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని బలపరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్య హరిచంద్ర, డిసిసి ఉపాధ్యక్షుడు బీంరెడ్డి, మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శివరాం నాయక్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్, గోపాల్ నాయక్, విట్టల్ నాయక్, నరసింహ నాయక్, రామచంద్రనాయక్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మొమిన్‌పేట్,వికారాబాద్ బీఆర్ఎస్ నేతలు

మొమిన్‌పేట్/వికారాబాద్,మేజర్‌న్యూస్(మే04):మోమిన్‌పేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో మోమిన్‌పేట్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిపి శివకుమార్ స్వామి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు విఠల్,ఎన్కతల మాజీ పిఎసిఎస్ చైర్మన్ బక్కారెడ్డి, మొరంగపల్లి మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, టేకులపల్లి మాజీ ఉపసర్పంచ్ సయ్యద్ ఖదీర్, మోమిన్‌పేట్ పిఎసిఎస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మోమిన్‌పేట్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాపురెడ్డి, కంటెస్టెంట్ సర్పంచ్ మక్సుద్ అహ్మద్ లు మరియు 60 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని వీడి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మోమిన్‌పేట్ మండల అధ్యక్షులు శంకర్ యాదవ్‌కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.





★కాంగ్రెస్‌లో చేరిన గొట్టిముక్క బీఆర్ఎస్ నాయకుడు మధుసూధన్ రెడ్డి....

వికారాబాద్ మండలం గొట్టిముక్క గ్రామ బీఆర్ఎస్ పార్టీకి చెందిన జూకంటి మధుసూదన్ రెడ్డి శనివారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనకు వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలి

★ జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ






వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(మే04): వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ తెలిపారు. మహిళ, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ ల సాధికారత శాఖ, స్వీప్ సంయుక్తంగా వయోవృద్ధులకు, దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్లకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో లోక్ సభ ఎన్నికల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ మాట్లాడుతూ... మే 13 న జరిగే చేవెళ్ల పార్లమెంటరీ ఎన్నిక ఉన్నందున వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు జిల్లావ్యాప్తంగా ఓటును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ బూతుల వద్ద వీల్ చైర్స్, ర్యాంపుల సౌకర్యాలు కల్పించామని అలాగే వయోవృద్ధులకు , దివ్యాంగులకు ఓటు వేయడానికి ఉచిత రవాణా సదుపాయంతో పాటు వీరికి సహాయ నిమిత్తం వాలంటరీలను కూడా నియమించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులకు, వయోవృద్ధులకు పోలింగ్ బూత్ లు వేరువేరుగా వరుసలు కల్పించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి సత్తార్ , షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, తెలంగాణ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు మురారి , ట్రాంజెండర్స్ జిల్లా అధ్యక్షులు హరిజన్ రమ్య, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ బలరాం, ట్రాన్స్ జెండర్ స్పెషలిస్ట్ వరలక్ష్మి ,బాబు , జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మెరుపురి వెంకటేష్ , జిల్లాలోని వయోవృద్ధులు, దివ్యాంగులు , ట్రాన్స్ జెండర్ లు పాల్గొన్నారు.

# భార్యను చంపిన భర్త...

★ అనుమానస్పద కేసును చేదించిన కరన్ కోట్ పోలీసులు

★ వివరాలు వెల్లడించిన డిఎస్పి బాలకృష్ణారెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మే 04): రెండో పెండ్లికి అడ్డు వస్తుందని భార్యను భర్త హతమార్చిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... తాండూరు మండల పరిధిలోని చంద్రవంచ గ్రామానికి చెందిన బోయిని లక్ష్మప్ప, అనిత (మృతురాలు)35 వీరిద్దరికీ 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగిన పిల్లలు కాలేరు. నాలుగు సంవత్సరాల క్రితం అతనికి భర్త లక్ష్మప్ప తాగి వచ్చి శరీరకంగా వేధిస్తూ చిత్రహింసలు పెడుతున్నాడు. దీంతో ఆమె తనను లక్ష్మప్ప వేధిస్తున్నాడని పలుమార్లు పెద్దల దృష్టికి పోలీసుల దృష్టికి తీసుకువెళ్ళింది. నెల రోజుల క్రితం భార్య బంధువు రాముకు లక్ష్మప్ప ఫోన్ చేసి అనితను చంపేస్తానని ఎన్ని డబ్బులు అయిన పెట్టి మేయిల్ పై మళ్లీ వస్తానని చెప్పాడు. గత నెల 30వ తేదీ భార్య భర్తలు ఇద్దరు కలిసి చంద్రవంచ వాగులో మద్యం సేవించారు. భర్త లక్ష్మప్ప భార్య గొంతును చాకుతో కోసి ఆ తర్వాత మృతదేహాన్ని వాగులో పడేసి వెళ్లిపోయాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతురాలు తండ్రి తులజప్ప తన కూతురును తన అల్లుడు చంపాడని ఫిర్యాదు చేశారు. పరారీలో ఉన్న లక్ష్మప్పను తనదైన శైలిలో పోలీసులు విచారించగా తనే హత్య చేసినట్లు ఒప్పుకున్నట్టు డిఎస్పి తెలిపారు. రెండో వివాహంకి అడ్డు వస్తుందని హత్య చేసినట్లు రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ విట్టల్ రెడ్డిలు వెల్లడించారు.

# అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

## -పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి -ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 04) ః అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా శనివారం మండల పరిధిలోని పల్గుట్ట గ్రామంలో ప్రచారం నిర్వహించి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వివరించి ఓట్లు అడగాలని, గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందన్నారు. దేశ ప్రజలంతా బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తుందని విమర్శించారు. ఆరు గ్యారంటీలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు దేవర పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ అల్లవాడ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, వైభవ్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, అభిలాష్, మధుకర్‌రెడ్డి, గుడుపల్లి మధుసూదన్‌రెడ్డి, నవీన్, మిట్టు, వడ్డే రాంచెంద్రయ్య తదితరులు ఉన్నారు.

## అందెల శ్రీరాములకు.... ఆరాముడి ఆశీస్సులు ఉండాలి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 04):మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ జన్మదిన సందర్భంగా పార్టీ శ్రేణులు ఉదయమే దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లప్పుడు ఆ శ్రీరాముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన శ్రీరాములు జన్మదిన వేడుకల్లో వారు కేక్ కట్ చేసి, శాలువాలతో గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అందేల శ్రీరాములు మాట్లాడుతూ గెలిచినా ఓడినా ప్రజల మధ్య తన జీవితం జీవనం ఉంటుంది అన్నారు. చేవెళ్ల పార్లమెంటరీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మీర్పేట్ కార్పొరేషన్ లో భారతీయ జనతా యువ మోర్చ ఉపాధ్యక్షుడు రాఘవేందర్ ఆధ్వర్యంలో అనాధాశ్రయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీరాములు యాదవ్ పుట్టినరోజు వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి బీజేవైఎం మహిళా మోర్చా సహా అన్ని మోర్చాల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో మీర్పేట అధ్యక్షుడు పెండ్యాల నరసింహ, కార్పొరేటర్లు వేముల నరసింహ,ఇంద్రావత్ రవి నాయక్,కరుణానిధి,నీల రవి నాయక్,ఎడ్ల మల్లేష్,శ్రావణ్ కుమార్, అభిమానులు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 04) : తెలంగాణలో తప్పుడు వాగ్దానాలతో అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో బంగపాటు తప్పదని శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలో కిసాన్ మోర్చ అధ్యక్షులు బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేర్వర్ రెడ్డికి మద్దత్తుగా బూతు స్థాయిలో ఇంటింటి ప్రచారంలో అన్నారు. కాంగ్రెస్ ప్రభూత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని నిలబెట్టు కోలేదన్నారు. తప్పుడు ప్రచారాలతో బీజేపీని అప్రతిష్ట పాలు చేయాలని యత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలో బంగపాటు తప్పదని అన్నారు. అందకని బీజేపీ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుని మోదీకి చేవెళ్లను కానుకగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, దయాకర్‌రెడ్డి, రవికాంత్ రెడ్డి, రాజశేకర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, బంగారు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి సాధించాలంటే హెల్మెట్ గుర్తుకు ఓటు వేయాలి

### -స్వతంత్ర్య అభ్యర్థి ఈశ్వరి సూర్యప్రకాశ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 04) ఃప్రగతిని సాధించాలంటే హెల్మెట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని స్వతంత్ర్య అభ్యర్థి ఈశ్వరి సూర్యప్రకాశ్ అన్నారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ.... చేవెళ్ల పార్లమెంట్ ప్రజలందరూ తమ విజయాన్ని కోరుకుంటున్నారని, తప్పకుండా హెల్మెట్ గుర్తుకు ఓటు వేస్తామని చెప్పుతున్నారన్నారు. గ్రామాల్లో మంచి స్పందన లభిస్తుందని, సోషల్ మీడియాలో ఫాలోవర్స్ 20లక్షల నుంచి 25లక్షల చేరుకున్నామన్నారు. గ్రామాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశామని, ప్రచారంలో అందరికంటే ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే హెల్మెట్ గుర్తుకు ఓటు వేసి సూర్యప్రకాశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈసమావేశంలో ఇంజనీర్ అరుణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - చేవెళ్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 04) ః పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు, రాజకీయ నాయకులు పోలీస్ శాఖకు సహకరించాలని ఏసీపీ కిషన్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం చేవెళ్ల పార్లమెంట్ కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ నిబంధనలను ప్రజలు, రాజకీయ నాయకులు పాటించాలని, కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి, షాబాద్ సీఐ కాంతరెడ్డి, ఎస్ఐ ప్రదీప్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 28వ డివిజన్‌లో కాసానికి మద్దతుగా కదిలిన జనం



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 04): బడంగ్పేట్ 28వ డివిజన్లో పలు కాలనీవాసులు చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కి మద్దతుగా ప్రచారానికి జనం కదిలారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్ ఆధ్వర్యంలో పలు డివిజన్లో ఉన్న కాలనీవాసులందరూ చేవెళ్ల పార్లమెంట్ బి ఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కి మద్దతుగా కదిలిన జనం. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ..... జై తెలంగాణ జై జై సబితమ్మ కారు గుర్తుకు ఓటు వేసి వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకొని, శాసనసభ్యులు మనమే... మళ్లీ పార్లమెంట్ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని కోరారు. కాలనీ వాసులందరూ కార్పొరేటర్ అడుగు జాడలలో నడుస్తూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల అధ్యక్షులు,కార్యకర్తలు యువకులు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ పాఠశాలల వ్యవస్థాపకుడు స్వర్గీయ ప్రభు 17వ వర్ధంతి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 04):బడంగ్పేట్ లార్డ్స్ పాఠశాలల వ్యవస్థాపకుడు స్వర్గీయ బి బి ప్రభు 17వ వర్ధంతిని పాఠశాల ప్రాంగణంలో జరుపుకోవడం జరిగిందినీ ప్రస్తుత చైర్మన్ బీరప్ప అన్నారు. బీబీ ప్రభు 2009 మే 4 తారీఖున ప్రమాదవశాత్తు మరణించడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన వర్ధంతి సందర్భంగా గుర్తు చేశారు. లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్ధాల బీరప్ప ప్రభు చిత్రపటానికి పూలమాల వేసి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... ప్రభువు ఉన్నతమైన ఆలోచనలు సహృదయత ను కొనియాడారు. విద్య పట్ల ప్రభుకి గల భావాలను ముందుచూపులు గుర్తు చేశారు. ప్రభువు ఈరోజు మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని తన యొక్క బాధను తెలియజేశారు. వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.... తమకున్న అనుబంధాన్ని అనుభవాన్ని గురుశిష్యుల భావాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభువు తనయుడు మణి శరణ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిడి సంతోష్ రెడ్డి, బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జి రేఖ ఉపాధ్యాయ బృందం పాల్గొని ప్రభు చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డి విజయానికి ఇంటింటి ప్రచారం



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 04): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఒకటో డివిజన్ శ్రీకృష్ణ ఎంక్లేవ్ సాయి నగర్, సాయి బాలాజీ కాలనీ సీతా హోమ్స్ కాలనీలలో మేయర్ పారిజాత రెడ్డి లోక్సభ ఎన్నికలలో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా గడపగడప ప్రచారంచేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గడ్డం రంజిత్ రెడ్డి కుమారుడు గడ్డం రాజ్ ఆర్యన్ రెడ్డి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు గట్టు బాలకృష్ణ, సామ వరుణ్,రంజిత్, రోహిత్, నాయకులు, కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.